ఉంగుటూరు: ఉంగుటూరు చల్లాలమ్మ ఆలయం, భీమేశ్వరస్వామి ఆలయంలో కాపులరామాలయంలో, చిన్న చల్లాలమ్మ ఆలయంలో, తూర్పు కాపుల కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు చేస్తున్నారు. బుధవారం చిన్న చల్లాలమ్మ ఆలయం వద్ద శ్రీకృష్ణ, గీతా సమాజం మహిళలు దేవీ అమ్మవారి పారాయణ చేశారు. నారాయణపురం కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్నారు.

108 బిందెలతో అమ్మవారికి జలాభిషేకం

దెందులూరు: దసరా ఉత్సవాల్లో భాగంగా గోపన్నపాలెంలోని కనకదుర్గమ్మ ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ సభ్యులు కొండేటి హనుమంతు, చిన్నవెంకన్న, రాముడు, అచ్చారావు, జోజిబాబు అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో విశేషాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి 108 బిందెలు, 108 కలశాలతో పంచామృతలతో పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మహిళలు కోలా టం నిర్వహించారు. సర్పంచ్ కోటీ నాగమల్లేశ్వరి కుమార్, ఎంపీటీసీ ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

మందలపర్రు పంచాయతన క్షేత్రంలో..

నిడమర్రు: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం బువ్వనపల్లి వడలమ్మ అమ్మవారి ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజల్లో 200 మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.

నిప్పులగుండం తొక్కిన భక్తులు



నిప్పుల గుండాన్ని తొక్కుతున్న భవానీ దీక్షాదారులు

ద్వారకాతిరుమల: గుండుగొలనుకుంటలో కొలువైన శ్రీ కండిగలమ్మ అమ్మవారు, పోతురాజు స్వామివారి ఆలయం వద్ద బుధవారం రాత్రి నిప్పులగుండాన్ని నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ నిప్పుల గుండంలో కుంకుళ్లమ్మ, భవానీ దీక్షాదారులతో పాటు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జలకళ మోటార్ల పంపిణీ

కామవరపుకోట: సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైఎస్సార్ జలకళ మోటార్లను మండలంలోని రైతులకు బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జెడ్పీటీసీ కడిమి రమేష్ అందజేశారు. రైతులకు ఏ విధమైన ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా బోర్లు తవ్వి, మోటర్లు అందజేయడం హర్షణీయమని అన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, సర్పంచ్ కర్రిపోతూ అనూష, ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, రాష్ట్ర ముతరాస సంఘ డైరెక్టర్ చుక్కల శ్రీనివాస్, ఎంపీడీవో కంతేటి శ్రీదేవి, ఏపీవో నాగరాజు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఉంగుటూరులో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం



ఉంగుటూరు మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: పదవిలో ఉన్నప్పుడు మంచి పనులు చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేసిన ప్రజాప్రతినిధులకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం లభిస్తుందని, ఆ దిశగా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పని చేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం ఉంగుటూరులో మండల పరిషత్ సమావేశం ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ తాను సర్పంచిగా ఉన్నపుడు ఆనాటి ఎమ్మెల్యే రంగనాథరాజు సూచన మేరకు పేదలకు ఇళ్ల కాలనీ నిర్మించానని, మళ్లీ ఎమ్మెల్యే హోదాలో పేదలకు ఇళ్లు నిర్మించే అవకాశం వచ్చిందని అన్నారు. గృహ నిర్మాణ పనులను గ్రామంలోని ప్రజలు ఈనాటికీ గుర్తుచేసుకుంటున్నారని అన్నారు. ఉంగుటూరు నియోజకవర్గం ఇళ్ల నిర్మాణంలో ఏలూరు జిల్లాలోనే ప్రథమంలో నిలిచిందని అన్నారు. ఉంగుటూరు మండలంలో రహదార్ల అభివృద్ధికి సుమారు రూ.3 కోట్లు కేటాయించి అభివృద్ధికి సహకరించిన ఎంపీపీ గంటా శ్రీలక్ష్మిని వాసుబాబు అభినందించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులందరూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన రక్షిత మంచినీటి పథకాన్ని పునర్నిర్మించాలని వెల్లమిల్లి సర్పంచి కూమార్‌రాజా కోరారు. రూ.68 లక్షల నిధులు కేటాయించి, టెండర్లు ఆహ్వానించామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు చెప్పారు. నల్లమాడు సర్పంచి గౌతురాము మాట్లాడుతూ గ్రామంలోని రక్షిత నీటి పథకాన్ని ఆధునీకరించాలని కోరారు. ఉప్పాకపాడు సర్పంచి నేదూరి అబ్బులు, దొంతవరం సర్పంచి సరిబాబు, యర్రమిల్లిపాడు సర్పంచి తమ్మిన శ్రీను, చేబ్రోలు సర్పంచి రందే లక్ష్మీ సునీత ఆయా గ్రామాల సమస్యలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో ప్రేమాన్విత, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, తహసీల్దారు వెంకటరమణ, పంచాయతీ రాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, వైస్ ఎంపీపీలు విద్యాలక్ష్మి, సింగిరెడ్డి సూర్యనారాయణ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

కొయ్యలగూడెం: ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణం వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీలక్ష్మి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం అచ్యుతాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనం అదేవిధంగా వైఎస్సార్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను అధికారులతో కలిసి సందర్శించారు. మూడు కార్యాలయాలు అసంపూర్తిగా నిలిచి ఉండడం పట్ల అధికారులను కాంట్రాక్టర్లను ప్రశ్నించారు. సుమారు రూ.కోటి ఇరవై లక్షలతో నిర్మిస్తున్న భవనాలు వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజుతో మాట్లాడి సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యుత్తు సరఫరా కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, రాష్ట్ర హిస్టరీ కార్పొరేషన్ డైరెక్టర్ సీహెచ్ మంగతాయారు అధికారులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నేతల ఆత్మీయ సమావేశం



పెదవేగిలో సమావేశమైన గౌడ సంఘం నేతలు

పెదవేగి : పెదవేగిలో మాజీ దెందులూరు నియోజకవర్గ ఏఎంసీ చైర్మన్ మేక లక్ష్మణరావు ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గ గౌడ సంఘీయుల సమావేశం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ నెల అక్టోబర్ 6న నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షుడిగా విజయరాయి గ్రామానికి చెందిన మట్టా గోపాలరావు తనయుడు మట్టా రమా శంకర్‌ను, రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్ జోగి రమేష్ ఆధ్వర్యంలో నియమించారని చెప్పారు. నియోజకవర్గ గౌడ సంఘ ప్రెసిడెంట్ మట్టా రమాశంకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 4 మండలాలకు గౌడ సంఘ అధ్యక్షులను నియమిస్తామని తెలిపారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గౌడ సంఘ చైర్మన్ జోగి రమేష్, మేకా శేషుబాబు, అంగర రామమోహన్, ఎంపీ మార్గాని భరత్, కొనకళ్ళ నారాయణ , కొనకళ్ళ జగన్నాథరావు (బోల్లయ్య), అనగాని సత్యప్రసాద్, ఉప్పాల హారిక రాము, మన ఏపీ రాష్ట్ర గౌడ సంఘ స్టేట్ కమిటీ సభ్యులు, దెందులూరు నియోజకవర్గ గౌడ సంఘ సభ్యులందరితో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఆ సభలో దెందులూరు నియోజకవర్గ గౌడ సంఘ పూర్తి కమిటీని ప్రకటిస్తామని అధ్యక్షుడు మట్టా రమా శంకర్ తెలిపారు. ఈ సమావేశంలో మాజీ దెందులూరు నియోజకవర్గ ఏఎంసీ చైర్మన్ మేక లక్ష్మణరావు, తాత సత్యనారాయణ, పెదవేగి మండల ఎంపీపీ రమ్యప్రసన్నకుమార్, మేకా వసంతరావు, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ మట్టా నవీన్, చల్లారి నాగబాబు, పరసా రంగారావు, చిట్టిబొమ్మ జగదీష్ పాల్గొన్నారు.

మహిళలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు



పోలీసు వందనం స్వీకరిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి తనిఖీ చేశారు. బుధవారం స్టేషన్‌కు వచ్చిన ఎస్పీ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలను సీఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సై వెంకన్నల నుంచి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా స్టేషన్‌ను పరిశీలించినట్లు చెప్పారు. జిల్లాలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే మహిళలపై దాడుల జరిగితే ఉపేక్షించబోమన్నారు. ఇప్పటికే ఏలూరులో జరిగిన యాసిడ్ దాడి ఘటనలో నిందితులను త్వరితగతిన అరెస్టు చేయడంతో పాటు, జీవిత ఖైదు పడేలా చేశామన్నారు. మహిళలపై ఎవరు దాడులకు పాల్పడినా ఇదే రీతిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొలుత సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

బుట్టాయగూడెం: పేదలకు మెరుగైన వైద్యసేవలను అందించాలనే సంకల్పంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష చేపట్టారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని సీతప్పగూడెం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష గిరిజన ప్రాంత ప్రజలకు ఒక వరంలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్యసేవలు పొందాలని కోరారు.

రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభం

మండలంలోని కాపవరం సమీపంలో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాల ప్రభుత్వ సేవలను గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కారం శాంతి, జెడ్పీటీసీ మొడియం రామతులసి, సర్పంచ్ సరియం లక్ష్మీ, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, ఎంపీటీసీ మొడియం వెంకమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే బాజీ, ఉప సర్పంచ్ సరియం చెల్లయ్య, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ ఎస్. శారా శాంతి, ఈఓపీఆర్‌డీ ఎం. శ్రీహరి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ డీఈ జొనాథన్, తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపులు ప్రారంభం

జంగారెడ్డిగూడెం రూరల్: పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. తాడువాయి పంచాయతీ పరిధిలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాస కాలనీలో జెడ్పీ నిధులు రూ.7.50 లక్షలతో 3 మంచి నీటి బోర్ల పనులు చేపట్టి పూర్తి చేశారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి మంచినీటి చేతి పంపులను ప్రారంభించారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



దేవులపల్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆలపాటి గంగా భవానీ కళ్యాణ మండపంలో పట్టణంలోని వలంటీర్లు, గృహసారథులకు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమానికి సంబంధించి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏమి కావాలో తెలుసుకుని జగనన్న అదే అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. అన్ని పథకాలు ప్రజలందరికీ అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలన్నారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 10 వరకు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వలంటీర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జగనన్న అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి వివరించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, వైఎస్సార్ సీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, పట్టణ సచివాలయాల కన్వీనర్ చలమాల శ్రీనివాస్, పాములపర్తి శ్రీనివాస్, బత్తిన చిన్న, వందనపు వెంకటేశ్వరరావు, షేక్ అక్బర్, కాసర సోమిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన

జంగారెడ్డిగూడెం రూరల్: పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని దేవులపల్లి గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబంలో లబ్ధి చేకూరిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దోరేపల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ ప్రగడ వెంకటలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైఎస్సార్ సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా కార్యదర్శి కఠారి సీతారాంబాబు, ప్రగడ సోం ప్రకాష్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ఉండి: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఐటీఐ జిల్లా కన్వీనర్ వి.శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం మండలంలోని ఎన్నార్పీ అగ్రహారం ప్రభుత్వ ఐటీఐ ఆధ్వర్యాన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఉండి జెడ్పీ హైస్కూల్ రోడ్డు, ఎన్నార్పీ అగ్రహారం చర్చ్ పక్క రోడ్డు, ఉండి కాలువ గట్టు ఏరియాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ సూరవరపు కనకదుర్గ, వెంకటాచార్యులు, ఐటీఐ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరంతర శ్రామికుడు - నిజమైన నాయకుడు



పుట్టినరోజు శుభాకాంక్షలు



రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి మరియు
తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి
ఎనలేని కృషిచేస్తున్న ఉప ముఖ్యమంత్రివర్యులు,
రాష్ట్ర దేవాదాయ శాఖా మాత్యులు

గౌ॥ శ్రీ కొట్టు సత్యనారాయణ గార్కి

మా హృదయపూర్వక **పుట్టినరోజు** శుభాకాంక్షలు

శ్రీ రాజరాజేశ్వరీ హోల్‌సేల్ పండ్ల వర్తక సంక్షేమ సంఘం

బ్రహ్మానందరెడ్డి మార్కెట్, తాడేపల్లిగూడెం



గుండుమోగుల సాంబయ్య
ప్రెసిడెంట్, ప్రో॥ స్రవంతి ఫ్రూట్స్

పండూరి సత్యనారాయణ
సెక్రటరీ

పండూరి రాము & బ్రదర్స్ ప్రో॥ గాయత్రి ఫ్రూట్స్	**మార్నిడి సూరిబాబు** ప్రో॥ ఎం.ఎస్.బి.ఫ్రూట్స్
శ్రీరంగం సత్యనారాయణ ప్రో॥ ఉదయశివరాం ఫ్రూట్స్	**సకిలేటి బాల శ్రీనివాసరావు** ప్రో॥ విజయదుర్గ ఫ్రూట్స్
గుండుమోగుల రామకృష్ణ ప్రో॥ లక్ష్మి ఫ్రూట్స్	**తుమ్మల సర్వేశ్వరరావు & బ్రదర్స్** ప్రో॥ లక్ష్మీగణపతి ఫ్రూట్స్
కంఠం శ్రీనివాసరావు ప్రో॥ సాయి శ్రీనివాస ఫ్రూట్స్	**కంచి సూర్యప్రకాష్** ప్రో॥ భవాని ఫ్రూట్స్
సత్యాల ఉదయ భాస్కర్ ప్రో॥ ఉదయ భాస్కర ఫ్రూట్స్	**మార్నిడి శేషు & బ్రదర్స్** ప్రో॥ సత్యరాజ్ ఫ్రూట్స్
తలారి బాల వెంకట విశ్వేశ్వరరావు ప్రో॥ బాలాంజనేయ ఫ్రూట్స్	**దొడ్ల మంగరాజు** ప్రో॥ సాయిరాం ఫ్రూట్స్
పంతం సూర్యచంద్రరావు ప్రో॥ సూర్య ఫ్రూట్స్	**గుండబోలు సోమేశ్వరరావు** ప్రో॥ సాయిబాబా ఫ్రూట్స్
గంటా రాఘవేంద్రరావు ప్రో॥ పరమేశ్వర ఫ్రూట్స్	**గూడా అప్పారావు** ప్రో॥ లక్ష్మి శ్రీనివాస ఫ్రూట్స్
సందక భాస్కరరావు ప్రో॥ మహాలక్ష్మి ఫ్రూట్స్	**వేగి సురేష్** ప్రో॥ సురేష్ ఫ్రూట్స్
తోట శ్రీనివాసరావు ప్రో॥ బాలా త్రిపుర సుందరిదేవి ఫ్రూట్స్	**మల్లిపూడి అంజిబాబు** ప్రో॥ స్టార్ ఫ్రూట్స్
రాయి శ్రీనివాసరావు ప్రో॥ సత్యదుర్గ ఫ్రూట్స్	**యోరుబండి జ్ఞాన శ్రీరామమూర్తి** ప్రో॥ లక్ష్మి భవాని ఫ్రూట్స్
అవిరెడ్డి నానాజి ప్రో॥ మారుతి ఫ్రూట్స్	**దంగేటి హేమంత్ నాయుడు** ప్రో॥ సత్య ఫ్రూట్స్

క్లుప్తంగా

నేడు కోమటిలంకలో ఆరోగ్య సురక్ష

ఏలూరు రూరల్: ఏలూరు మండలం కోమటిలంకలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని ఎంపీడీఓ బి.ప్రణవి తెలిపారు. సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, ఉచితంగా మందులు అందజేస్తారని పేర్కొన్నారు.

నేడు కొవ్వలిలో..

దెందులూరు: కొవ్వలిలో గురువారం సర్పంచ్ ఇంటేటి మధులత అధ్యక్షతన ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు దెందులూరు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తెలిపారు. కొవ్వలిలో మొటపర్తి భవన్‌లో వైద్యశిబిరాన్ని నిర్వహిస్తామని శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దెందులూరులో ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రం

దెందులూరు: దేశంలోనే ప్రథమస్థానంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామ శివారు ప్రాంతాల్లో ప్రజలందరి సౌకర్యార్థం ఎస్‌బీఐ ఖాతాదారులు సేవాకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్రం నిర్వాహకులు శింగవరపు అన్వేష్ అన్నారు. బుధవారం దెందులూరులో ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతా తెరవడం, నగదు బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం తదితర బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఫిక్సిడ్ డిపాజిట్లు చేసుకోవచ్చని, ఏ బ్యాంకులకు సంబంధించిన సేవలైనా వినియోగించుకోవచ్చని తెలిపారు.

గీత కార్మికుడికి గాయాలు

పెదవేగి : తాటిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడ్డ గీత కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. పెదవేగి గ్రామానికి చెందిన తాతా సురేష్ బాబు బుధవారం ఉదయం తాటి చెట్టు పైనుంచి కల్లు దించుతుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో సురేష్‌బాబు కుడికాలుకు తీవ్రగాయమైంది. దీనిని గమనించిన తోటి గీతకార్మికులు అతనిని ఏలూరులో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కుడికాలికి శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆశ్వీయుజమాస దివ్య బ్రహ్మోత్సవాలకు విచ్చేయండంటూ గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును ఆలయ ఈఓ వేండ్ర త్రినాధరావు బుధవారం ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యే తలారిని దేవరపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఈఓ మర్యాద పూర్వకంగా కలిశారు. తలారికి శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈనెల 24న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు 29 వరకు జరుగుతాయని, అందులో భాగంగా 26వ తేదీ రాత్రిన శ్రీవారి తిరుకల్యాణం, 27న రథోత్సవం వైభవంగా నిర్వహిస్తామని ఈఓ పేర్కొన్నారు.

కలప రవాణా ట్రాక్టర్ పట్టివేత

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం చిర్రివారిగూడెం సమీపంలో అక్రమంగా జామాయిల్ బాదులు రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ఫారెస్టు అధికారులు, గ్రామస్తులు బుధవారం పట్టుకున్నారు. అక్రమ రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారంతో ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

20న విద్యుత్ అవగాహన సదస్సు

భీమవరం(ప్రకాశం చౌక్): ఆకివీడులోని దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 20న ఉదయం 10.30 గంటల నుంచి సీజీఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ విద్యుత్ అవగాహనా సదస్సు నిర్వహిస్తారని ట్రాన్స్‌కో ఈఈ ఫీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. సదస్సు అనంతరం ఉదయం 11.30 గంటల నుంచి ఆకివీడు అయి భీమవరం రోడ్డులోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారు సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారుల బిల్లుల లోపాలు, ఓల్టేజీ హెచ్చుతగ్గుల సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. సీజీఆర్ఎఫ్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. కాళ్ల, ఉండి, ఆకివీడు, భీమవరం, పాలకోడేరు మండలాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అహ్మద్ ఖాన్ కోరారు.

బోనాల కలశాలతో గ్రామోత్సవం

కాళ్ల: కోమటిగుంట గ్రామం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. శ్రీదేవీ నవరాత్రులను పురస్కరించుకుని గ్రామంలో బోనాల సంబరాలు బుధవారం వైభవంగా జరిగాయి. రామాలయం కమిటీ ఆధ్వర్యాన సుమారు 150 మంది మహిళా భక్తులు ప్రత్యేక అలంకరణలో, భవానీ మాలధారులు నెత్తిన బోనాలు పెట్టుకుని గ్రామోత్సవం నిర్వహించారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

22 అంశాలతో అజెండా

ఏలూరు టౌన్: ఏలూరు నగరపాలక సంస్థ సర్వసభ్య ప్రత్యేక సమావేశం గురువారం ఉదయం 10.45 గంటలకు కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ షేక్ నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించనున్నారు. 22 అంశాలతో కూడిన అజెండా ఆమోదానికి కౌన్సిల్ సభ్యుల ముందు ఉంచనున్నారు. అభివృద్ధి పనులు, పరిపాలన సంబంధిత అంశాలపైనా సభ్యుల ఆమోదం కోరనున్నారు.

అజెండాలో కొన్ని..

- ఏలూరు కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ ఖాళీలను భర్తీని ప్రధాన అంశంగా ఉంచారు. ఇప్పటికే స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేస్తున్న అడ్వకేట్ ప్రత్తిపాటి తంబి, టీఆర్ఆర్ మోహనరావు పదవీకాలం ముగియడంతో ఈ రెండు ఖాళీల భర్తీకి అధికారులు నిర్ణయించారు.



ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం

- ఏలూరు నగరపాలక సంస్థ మేనేజర్ సీహెచ్‌వీవీ మూర్తిపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో గతంలో జాయింట్ కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేకాధికారి పి.అరుణ్‌బాబు విచారణ చేసి మేనేజర్‌పై చర్యలు తీసుకునేందుకు ఏసీబీకి లేఖ రాశారు. దీని ఆధారంగా మూర్తిని సస్పెండ్ చేయగా, దీనిపై రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మూర్తిని విధుల్లోకి తీసుకోవాలంటూ ఆదేశించింది. ఈ నేపథ్యంలో మేనేజర్ మూర్తిపై వచ్చిన అవినీతి ఆరోపణలు వాస్తవమని, అతన్ని 2023 జనవరి 18 నుంచి విధులు నిలుపుదల చేసేందుకు కౌన్సిల్ ఆమోదానికి ఉంచారు.
- ఏలూరు అశోక్‌నగర్ ఏటిగట్టు, హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.97.50 లక్షలతో అంచనాలు తయారు చేశారు.
- ఏలూరు నగరంలో ఐదు అర్బన్ పీహెచ్‌సీల నిర్మాణానికి అంచనాలు రూపొందించారు. ఒక్కొక్క యూపీహెచ్‌సీ నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరయ్యాయి. వీటి టెండర్‌లో సొమ్ము వ్యత్యాసాలకు సంబంధించి కౌన్సిల్ ఆమోదానికి సమర్పించారు.

మహాలక్ష్మీదేవిగా కనకదుర్గమ్మ దర్శనం

ఏలూరు (టూటౌన్): దేవీ శరన్నవరాత్రులు నగరంలో వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారు ప్రత్యేక అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం ఉదయం అమ్మవార్ల ఆలయాల్లో నిత్యపూజలు, కుంకుమ పూజ, లలితా సహస్ర నామ పారాయణం, దేవీ ఖడ్గమాల పారాయణాలు నిర్వహించారు. పత్తేబాద నాలుగుళ్ల సెంటర్లని అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఎస్ఆర్‌పేటకు చెందిన మహంతి అప్పలనాయుడు, రమాదేవి దంపతులు అమ్మవారికి రూ.99,999 విలువగల వెండి చెంబు, బంగారపు నెక్లెస్, చంపసారాలు, రెండు బొట్లు బిళ్లలు సమర్పించుకున్నారు. మరో దాత రాజేశ్వరి రూ.8,500 విలువైన ముత్యాలు వెండి దండ అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీహెచ్ రామనాగ శంకర్, ధర్మకర్తల మండలి సభ్యులు దిరిసిపాము రాజ్యలక్ష్మి, చోడవరపు వరలక్ష్మి, సారిక



అమ్మవారికి వెండి చెంబు, బంగారు వస్తువులు అందిస్తున్న భక్తులు

దుర్గ, శ్రీ లక్ష్మి, ఆలయ ఈఓ డి.శంకర్రావు పాల్గొన్నారు. బావిశెట్టివారిపేటలోని కనకదుర్గమ్మవారు నాలుగో రోజు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నగరంలోని పలు ఆలయాల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అలంకరణలు, పారాయణలు నిర్వహించారు.



మహాలక్ష్మీ దేవి అలంకరణలో పత్తేబాద నాలుగు గుళ్ల సెంటర్ కనకదుర్గమ్మవారు

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం దేశానికే ఆదర్శం

పెదపాడు: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పేదలకు ఇంటి వద్దే స్పెషలిస్టులతో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆమె తెలిపారు. అప్పనవీడులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను, ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విద్యా, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు. ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గా ప్రసాద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్, స్థానిక సర్పంచ్ చిన్నాల ఝాన్సీ,వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్ధే రామసీత తదితరులు పాల్గొన్నారు.



అప్పనవీడులో మందుల కిట్‌ను పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పేదలకు అండగా జగనన్న ఆరోగ్య సురక్ష

దెందులూరు: పేదలకు అండగా ప్రజలందరికీ తోడుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారని జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం అన్నారు. బుధవారం దెందులూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోకల రాంబాబు, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరీరాజు, ఎంపీటీసీలు తోట విజయకుమారి, తాళ్ళూరి నాగరాజు, పులిపాటి ఆనంద్, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు ఆధ్వర్యం వహించారు. దెందులూరు శివారు గ్రామాల నుంచి వచ్చిన 896 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దెందులూరు ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, తహసీల్దార్ ఎస్వీ నాంచారయ్య, ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి, వైద్య బృందం, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య తెలిపారు. బుధవారం పెదవేగి మండలం అమ్మపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్యతోపాటు కొప్పాక సొసైటీ చైర్‌పర్సన్ చళ్లగొళ్ళ భూస్వామి, సర్పంచ్ దేవరపల్లి ఏసుమరియమ్మ ఏబేలురాజు, ఎంపీటీసీ యర్రా అనురాధ కోటేశ్వరరావు, స్థానిక నాయకులు చందు సుబ్బారావు, జీవీ చంద్రశేఖర్, పరసా శివ, తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంఈఓ 2 అరుణ్ కుమార్, అంగన్వాడీ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శులు, ప్రసాద్ స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చదవడం మాకిష్టం



భీమడోలులో సామూహిక పుస్తక పఠనం చేస్తున్న చిన్నారులు



పెదవేగి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

భీమడోలు: భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రంథాలయాల్లో దసరా సెలవుల నేపథ్యంలో నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం శిక్షణ తరగతులు నాల్గవ రోజుకు చేరాయి. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన చిన్నారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం చిన్నారులకు డ్రాయింగ్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. లైబ్రేరియన్లు డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి, చిన్నారులు, పెద్దలు పాల్గొన్నారు.

పెదవేగి : పెదవేగిలోని శాఖా గ్రంథాలయంలో దసరా సెలవులను పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు గ్రంథ పాలకుడు అరుణకుమార్ అన్నారు. దీనిలో భాగంగా బుధవారం చెస్ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

20న ఆటోనగర్ ఎన్నికలు

ఏలూరు రూరల్: ఈ నెల 13న మల్కాపురం ఆటోనగర్‌లో కొందరు బయట వ్యక్తులు వచ్చి గలాటా సృష్టించడంతో వాయిదాపడిన ది ఏలూరు ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 20న నిర్వహించనున్నామని ఆటోనగర్ ఎన్నికల నిర్వహణ త్రిసభ్య కమిటీ సభ్యుడు ఆదాడ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఏలూరు సీఎస్ఐ స్కూల్ వద్ద అపోలో టైర్స్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సురేష్‌చంద్ర బహుగుణ పోలీస్ స్కూల్ ఆవరణలోని కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం పోలింగ్ ప్రక్రియ చేపడతామన్నారు. సభ్యులు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

మరో సభ్యుడు కర్రి మహేశ్వరరావు మాట్లాడుతూ పోలింగ్ సజావుగా సాగేందుకు పోలీసుల సహకారం కోరామన్నారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పలువురు సభ్యులు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నాగభూషణంపై పలు ఆరోపణలు చేశారు.

గాజాపై ఇజ్రాయేల్ దాడిని నిలిపివేయాలి

ఏలూరు (టూటౌన్): గాజాపై అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయేల్ కొనసాగిస్తోన్న మారణ హోమాన్ని ఆపాలని కోరుతూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం ఏలూరు మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఏపీ బేవరేజ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ ఏలూరు నగర కార్యదర్శి బి.వెంకట్రావు మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయేల్ సాగిస్తోన్న యుద్ధాన్ని ఆపి శాంతిని, పాలస్తీనా ప్రజల స్వయం ప్రతిపత్తిని కాపాడాలి, పాలస్తీనా భూభాగాల నుంచి ఇజ్రాయేల్ సైన్యం వెనక్కి వెళ్లాలని కోరారు. యుద్ధ విషయాలను వివరించేందుకు ఈనెల 19న స్థానిక వన్‌టౌన్ ప్రాంతంలోని అంజుమాన్ హాలు వద్ద ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షుడు పి.ప్రసాద్, న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యర్రా శ్రీనివాసరావు, గడసాల రమణ, పల్లి గంగరాజు, కోరాడ అప్పారావు, చల్లా శ్రీను, చిన్ని నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



గాజాపై ఇజ్రాయేల్ దాడిని ఆపాలంటూ నినదిస్తున్న కార్మికులు

రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు (టూటౌన్): జిల్లాలో రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రజక జన సంఘం అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య కోరారు. వట్లూరులోని రజకుల వృత్తి చెరువుల సమస్యపై ఆయన రజకులతో మాట్లాడారు. వట్లూరు చెరువును మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్‌తో పాటు రజక నేతలు క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. కట్లయ్య మాట్లాడుతూ రజకుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక జీఓలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారుల అవగాహనా రాహిత్యం వల్ల రజకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, మత్స్య శాఖల ఆధీనంలో ఉండే రజక వృత్తిదారుల చెరువులకు లీజులను ఆలస్యం చేయకుండా తీసుకోవాలని కోరారు. గత 60 సంవత్సరాల నుంచి రజకులు వట్లూరులోని 10 ఎకరాల చెరువులో వృత్తి చేసుకుంటున్నారని తెలిపారు. ఈ చెరువు కేటాయింపుపై ఆధారాలు లేవని మత్స్యశాఖ అధికారులు చెప్పడంతో సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ సతీష్, సిబ్బంది, రజక నాయకులు పాల్గొన్నారు.



వట్లూరు చెరువు విషయంపై రజకులతో చర్చిస్తున్న కట్లయ్య

ప్రజా సంక్షేమం కోసమే పథకాలు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: రాష్ట్రంలో ప్రజల అవసరాలను గుర్తించి వారి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మడుగు పోలవరం పంచాయతీ జొన్నలపాలెం 2, లంకలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలుపుతూ, గత నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల అండదండలు ఉన్నాయని తెలిపారు.

సమస్యలకు పరిష్కారం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇంటింటికీ తిరుగుతున్న క్రమంలో ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా అధికారులకు పలు ఆదేశాలను జారీ చేసి వాటిని వెంటనే ఆయన పరిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, సర్పంచ్ బీఎస్ పరమేశ్వరరావు, గొలగాని సత్యనారాయణ, పొనుకు అశోక్‌బాబు, బండి బాలాజీ, మల్లుల పాటియ్య, జొన్నల రాధాకృష్ణ, విజయ్‌బాబు, ఏఎస్ఎన్ రాజు, ఎన్వీ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.


మడుగు పోలవరంలో గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గ్రంధి

ప్రతి ఊరు అభివృద్ధి చెందాలి

వీరవాసరం: ప్రతి ఊరు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మెంటేపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.8.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం ఆయన ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షల నిధులతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రధానంగా గ్రామాల్లో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లను కూడా నిర్మించాల్సిన ఆవశ్యకత ఉంటుందని, ఈ నేపథ్యంలో ప్రతి సచివాలయ పరిధిలో ఉన్న అంతర్గత రోడ్ల వివరాలను సేకరించి దశల వారీగా సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టనష్టాలను తెలుసుకుని ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందుతున్నాయో లేదో ఆరా తీయాలని సూచించారు.

మోగల్లులో అంగన్‌వాడీ భవనం ప్రారంభం

పాలకోడేరు: అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడం వల్ల గర్భిణులు, చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మోగల్లులో కొత్తగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. పీవీఎల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ భవనానికి నాబార్డు రూ.12 లక్షలు, మండల పరిషత్ రూ.1.5 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమల్లోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీటీసీ కాటూరి శాంతకుమారి ఆధ్వర్యాన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, ఎంపీపీ చంటిరాజును సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు(బాబు), వైస్ ఎంపీపీ సోడదాసి నరేష్, సర్పంచులు బొల్లా శ్రీనివాస్, చింతపల్లి చిన్న, పెన్మత్స వెంకటలక్ష్మి, మంతెన బాపిరాజు, నాగ రామకృష్ణంరాజు, ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

సాక్షి, భీమవరం: వచ్చేనెల 9న జరిగే రాజా రామ్మోహన్‌రాయ్ ద్విశత జయంతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్‌ను భీమవరం ఆర్డీవో దాసి రాజు ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీజేఎస్ ప్రసూన మాట్లాడుతూ 1973లో ఈ కళాశాలను స్థాపించారని, ఎంతో మంది ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది కళాశాల అభివృద్ధికి పాటుపడుతూ వచ్చారని, స్వర్ణోత్సవాలకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు స్వర్ణోత్సవాలకు హాజరవుతున్నారని, ఎంతోమంది దాతలు సహకారాన్ని అందిస్తున్నారని, నవంబర్ 9వ తేదీ వరకు కళాశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, ధనుంజయరావు, పి.అమూల్యరావు, ఇందుకూరి ప్రసాదరాజు, బీహెచ్ వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

మొన్నటి వరకు మనది పట్టణ స్థాయి... నేడు రెవిన్యూ డివిజన్ స్థాయి...

స్థాయిని పెంచిన సమర్థ నాయకుడు





మితభాషి, మృధుస్వభావి,
తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని
అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న
మా ప్రియతమ ఉపముఖ్యమంత్రివర్యులు ,
దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు

శ్రీ కొట్టు సత్యనారాయణ గార్కి
పుట్టినరోజు శుభాకాంక్షలు...

- పట్టణములో నిర్మించిన సీసీరోడ్స్, బీటీ రోడ్స్, సీసీ డ్రైన్లు, పార్కులు, శ్మశనాల అభివృద్ధి మరియు మంచి నీటి పైపులైన్ విలువ : **రూ. 43 కోట్లు**
- నాడు నేడు కార్యక్రమంలో అభివృద్ధి చేసిన స్కూల్స్ పనుల విలువ: **రూ. 5.33 కోట్లు**
- అమృత్ పథకంలో చేపట్టిన మంచినీటి సరఫరా పనులు తో 2000కు పైగా గృహములకు మంచినీటి కుళాయిలు ఏర్పాటుకు : **రూ.15.40 కోట్లు**
- గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో చేపడుతున్న పనులు : **రూ.7 కోట్లు**
- జగనన్న హౌసింగ్ కాలనీలో చేపట్టిన గృహ నిర్మాణములు, అభివృద్ధి పనుల విలువ : **రూ.461 కోట్లు**
- పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం విలువ : **02.20 కోట్లు**
- అండర్ గ్రౌండ్ డ్రైనేజి నెట్వర్క్ పునరుద్ధరించుటకు **రూ.32.14 కోట్లు**
- నూతన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం కొరకు **రూ.5.64 కోట్లు**

ఈ నాలుగున్నర సంవత్సరాలలో తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలు రూ.2,99,21,02,519 కోట్లు

పురపాలక సంఘం సిబ్బంది
తాడేపల్లిగూడెం